North America
Singapore
Dubai

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

World Digital News Portal For NRI Telugus

జూన్, 2022 సంపుటి 12 , సంచిక 1

www.namastenri.net

NRI NEWS




జగన్ దావోస్ పర్యటన సక్సెస్ 5వ పేజీలో



కేటీఆర్ విదేశీ పర్యటన విజయవంతం 4వ పేజీలో



ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం...7వ పేజీలో



ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు 9వ పేజీలో



ఘనంగా నయన్, విఘ్నేష్ పెళ్లి 12వ పేజీలో

TRIPURA CONSTRUCTIONS

# EVERYONE DESERVES THE OPPORTUNITY OF HOME



Green ALPHA

**Green Alpha** as the name proclaims, has greenery everywhere around the 6 majestically constructed towers with 10 floors in each. This is the first-ever high rise gated community with green buildings – vertical forest apartments, one of its kind in Hyderabad. This greenery is bizarre. These are vertical gardens with a dense green forest – wrap like elegance, forming an exquisite canopy over the township of **GREEN ALPHA @ Tellapur.** Tall plants, thick shrubs, flowering creepers bring a slice of nature as a canopy over the towers and the flora is seen inside the apartments too.

TRIPURA Landmark-III


Bowrampet, Hyderabad

Third in the string of the well built Landmark Series, **Tripura Landmark III,** is yet another fabulous venture of Tripura Constructions. These are magnificently built **3BHK duplex** independent luxurious villas built in a gated villa community **@Bowrampet. Tripura Landmark III** is well connected to Hi-Tech City and ORR.



INLAND

**Tripura's Inlands** is spread across an area of **400 acres of land,** with thick vegetation land of different, varieties of plants and trees. Apart from these amazing features Tripura's Inlands also has a club house. This club house serves various purposes, it has open functional space to celebrate beautiful occasions of life.





Tripura FARMLANDS

**Tripura Resort & Farmlands** is the best choice. This venture is located on a vast expanse of **40 + acres at Erlapally.** Remoteness from the busy areas creates serenity and tranquillity in these lush green resorts. An attractive arch welcomes you at the entrance of these **Farmland**

Scan the **QR CODE** to connect with us on **WhatsApp**

www.tripuraconstructions.com | www.tripurarealestates.com

**+91 73040 25025 | +91 91004 47761**

Add: OPP to Film nagar temple, Above BOI bank, Plot No.2, Laxmi Ganpathi Nilayam, Road Number 76, Film Nagar, Hyderabad, Telangana 500096.

**Sales@tripuraconstructions.com**

NCC Urban

30+ years of Delivering Excellence

RERA No.: PO2400000379
For Blocks - 6, 8 & 12

NCC URBAN ONE
@ NARSINGI CIRCLE

Integrated township
with gated community


## 6 Blocks are Handed Over. 7th Block is Ready to Handover. Few Flats are available in Block-8 to 12

3 & 4 BHK Luxury Units | All Premium Facilities | Excellent Lobbies Wide Corridors

Spacious Floor Plans | Lush Greens | Clubhouse with Amenities

Premium Blocks - 9 & 10 with 3380sft units















All set and ready.
Few flats just left for you
for a Grandeur Living

NCC Urban Gardenia
@ GACHIBOWLI

Premium Confominiums of
4 BHK Simplex & 5 BHK Duplex





Toll-Free: **767-100-4000**
saleshyd@nccurban.com | www.nccurban.com

Contact: **91001 77701, 99498 33255, 80083 00381, 91001 77728, 70329 97961**

# మంత్రి కేటీఆర్ యూకే పర్యటన.. పలు కంపెనీలతో భేటీ, ఒప్పందాలు

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కె. తారకరామారావు ఇటీవల యునైటెడ్ కింగ్‌డమ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కంపెనీల అధిపతులతో సమావేశమయ్యారు. పలు ఒప్పందాలను కుదుర్చుకున్నారు. ప్రముఖులను కలుసుకుని తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. తన పర్యటనలో భాగంగా థామస్ లాయిడ్ గ్రూప్ ఎండి నందిత సెహగల్ తుల్లీ మరియు సీనియర్ ప్రతినిధులతో మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ లో కొనసాగుతున్న తమ కంపెనీ కార్యకలాపాల విస్తరణ పై చర్చించారు. పియర్సన్ కంపెనీ సీనియర్ ప్రతినిధులతో సమావేశమైన మంత్రి కేటీఆర్, తెలంగాణలో నైపుణ్య శిక్షణ అభివృద్ధికి సంబంధించి చేపట్టిన పలు కార్యక్రమాల పైన వివరాలు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్– టాస్క్ తో పని చేసేందుకు రియల్ సంస్థ ముందుకు వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం తో భాగస్వామ్యానికి ముందుకు వచ్చిన పియర్సన్ సంస్థకి ధన్యవాదాలు తెలిపిన మంత్రి కేటీఆర్ వారిని తెలంగాణకి ఆహ్వానించారు. క్రాన్ ఫీల్డ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ హోల్ఫార్డ్, ప్రో వైస్ ఛాన్సలర్ పోల్లార్డ్ లు మంత్రి కేటీఆర్ తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకుంటున్న ఏరోనాటికల్ యూనివర్సిటీ ప్రయత్నాల పట్ల తాము ఆసక్తిగా ఉన్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. ప్రపంచ స్థాయి ఏరోనాటికల్ యూనివర్సిటీ తెలంగాణ కేంద్రంగా తీసుకువచ్చే తమ ప్రయత్నంలో కలిసి రావాలని ఈ సందర్భంగా కేటీఆర్ క్రాన్ ఫీల్డ్ యూనివర్సిటీ బృందానికి విజ్ఞప్తి చేశారు. హెచ్ఎస్బిసికి చెందిన పాల్ మెక్ పియార్సన్, బ్రాడ్ హిల్ బర్న్ లు మంత్రి కే తారకరామారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నగరంలో తమ కంపెనీ కార్యకలాపాలు వేగంగా విస్తరిస్తున్నాయని, ఇప్పటికే తమకు బలమైన ప్రెజెన్స్ ఉన్నదని తెలిపారు. తెలంగాణలో తమ కార్యకలాపాలను మరింతగా విస్తరించేందుకు తాము కట్టుబడి ఉన్నామని, ఇందుకు సంబంధించి త్వరలోనే స్పష్టమైన కార్యాచరణతో మరోసారి సమావేశం అయ్యేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. లండన్‌లోని కింగ్స్ కాలేజీతో హైదరాబాద్ ఫార్మాసిటీపై తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. కింగ్స్





కాలేజీని కేటీఆర్ బృందం సందర్శించిన సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్, లైఫ్‌సైన్సెస్ డైరెక్టర్ శక్తినాగప్పన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం ఫార్మాసిటీలో ఏర్పాటు చేయనున్న ఫార్మాయూనివర్సిటీకి సంబంధించిన పరిశోధన, అకడమిక్ వ్యవహారాల్లో తెలంగాణ ప్రభుత్వంతో కలిసి కింగ్స్ కాలేజీ పనిచేయనుంది. ఒప్పందం సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ కింగ్స్ కాలేజీతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం భారత్, యూకే సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందన్నారు. హైదరాబాద్ ఫార్మాసిటీ ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మా క్లస్టర్‌గా మారనుందన్నారు. ఫార్మా పరిశోధన శిక్షణలో ప్రపంచంలోని అత్యంత నైపుణ్యం కల యునివర్సిటీతో తమ ప్రభుత్వం కలిసి పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఫార్మాయూనివర్సిటీ పరిశోధన, బోధన అంశాల్లో తెలంగాణకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యం అందనుందన్నారు. ఈ కార్యక్రమంలో కింగ్స్ కాలేజీ లండన్ అధ్యక్షులు, ప్రిన్సిపాల్ షిట్టికపూర్ తదితరులు పాల్గొన్నారు.

---

# కేటీఆర్ విదేశీ పర్యటన విజయవంతం

## పారిశ్రామికవేత్తలతో ఒప్పందాలు...4,200 కోట్లకు పైగా పెట్టుబడుల రాక

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఇటీవల జరిపిన లండన్, దావోస్ విదేశీ పర్యటన విజయవంతంగా ముగిసింది. విదేశాల్లో దాదాపు పది రోజుల పాటు పర్యటించిన కేటీఆర్ 45 వాణిజ్య, 4 రౌండ్ టేబుల్, 4 ప్యానెల్ సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి రూ. 4,200 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని కేటీఆర్ తన ట్విట్టర్ పేజీ ద్వారా వెల్లడించారు. యూకే, దావోస్ పర్యటన విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన తన బృందానికి కేటీఆర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 18 నుంచి 22 వరకు ఆయన లండన్ పర్యటన సాగింది. తరువాత దావోస్ జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సదస్సులో పాల్గొన్నారు. లండన్‌లో భారత హైకమిషన్ సమావేశంతోపాటు ప్రవాస భారతీయులు, యూకే ఇండియా బిజినెస్ కౌన్సిల్ ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొన్నారు. పలు ప్రతిష్ఠాత్మక సంస్థల అధిపతులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సదస్సులో వివిధ దేశాల రాజకీయ, అధికార, వ్యాపార ప్రముఖులతో సమావేశం అయ్యారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ ద్వారా సామాన్యులకు మెరుగైన సేవలు అన్న అంశంపై ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో కేటీఆర్ ప్రసంగించారు. పలు అంతర్జాతీయ కంపెనీలతో కేటీఆర్ సమావేశమై తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు.

**దావోస్‌లో పలువురితో సమావేశాలు...**

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) సమావేశాల సందర్భంగా హ్యుందాయ్ సీఐవో యంగ్చో చి తెలంగాణ పెవిలియన్‌లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కే తారకరామారావుతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న మొబిలిటీ క్లస్టర్‌లో రూ. 1,400 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్టు వెల్లడించారు. ఈ పెట్టుబడితో టెస్ట్ ట్రాక్‌లతోపాటు ఎకో సిస్టమ్‌కు అవసరమైన ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. తెలంగాణ మొబిలిటీ వ్యాలీలో భాగస్వామిగా ఉండేందుకు అంగీకరించారు. అంతేకాకుండా తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఉన్న ఇతర అవకాశాలపై చర్చించారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన హ్యుండాయ్ కంపెనీకి సంపూర్ణ సహకారం అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

క్షయ (టీబీ) వ్యాధి నిర్ధారణ కిట్లను తయారు చేసేందుకు హైదరాబాద్‌లో గ్లోబల్ ప్రొడక్షన్ ఫెసిలిటీని ఏర్పాటు చేయనున్నట్టు స్వీడన్ సంస్థ ఈఎంపీఈ డయాగ్నస్టిక్స్ ప్రకటించింది. దశలవారీగా రూ. 207 కోట్ల (25 మిలియన్ యూరోల) పెట్టుబడి పెట్టనున్నట్టు వెల్లడించింది. తొలుత రూ. 25 కోట్ల పెట్టుబడితో జీనోమ్ వ్యాలీలో ప్రారంభించనున్న కేంద్రంలో నెలకు 20 కిట్లను తయారు చేయనున్నట్టు కంపెనీ వ్యవస్థాపక సీఈవో డాక్టర్ పవన్ అసలాపురం దావోస్‌లో మంత్రి కేటీఆర్‌కు వివరించారు. దీనికి అదనంగా మరో రూ. 50 కోట్ల పెట్టుబడితో 150 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్టు చెప్పారు. ఐదు దేశాల్లో క్లినికల్ పరీక్షలు నిర్వహించిన తర్వాత తమ యూనిట్ ఏర్పాటుకు హైదరాబాద్‌ను ఎంచుకొన్నట్టు తెలిపారు. హైదరాబాద్‌లో తయారయ్యే కిట్లను ప్రపంచవ్యాప్తంగా విక్రయిస్తామన్నారు. యూనిట్ ఏర్పాటుకు సహకరిస్తున్న మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్ దావోస్ పర్యటన సక్సెస్




దావోస్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి జరిపిన పర్యటన విజయవంతమైంది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ముఖ్యమంత్రి పాల్గొని పలువురు పారిశ్రామికవేత్తలతో చర్చించారు. దీంతో దావోస్ వేదికగా రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు అడుగులు పడ్డాయి. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారీ పెట్టుబడుల ఒప్పందాలు జరిగాయి. ఆర్సిలర్ మిట్టల్‌తో సహా పెట్టుబడులకు అదానీ, గ్రీన్‌కో, అరబిందో సంస్థలు ముందుకువచ్చాయి. ప్రపంచ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో లక్షా 25 వేల కోట్ల మేర పెట్టుబడులకు ముందుకు వచ్చాయి. అభివృద్ధిని పర్యారణ హితాన్ని సమతుల్యం చేసుకుంటూ పారిశ్రామికంగా రాష్ట్రాన్ని శక్తివంతంగా నిలిపేందుకు దావోస్‌వేదికగా ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్ చేసిన ప్రయత్నం చక్కటి ఫలితాలను సాధించింది. రేపటి ప్రపంచంతో పోటీపడుతూ, సుస్థిర ఆర్థికాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు దావోస్ వేదికను రాష్ట్రం వినియోగించుకుంది. విఖ్యాత కంపెనీలు, పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంతో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. నాలుగోతరం పారిశ్రామికీకరణకు మూలకేంద్రంగా రాష్ట్రాన్ని మార్చేందుకు అవసరమైన గ్రీన్ ఎనర్జీకి సంబంధించే రూ.1.25కోట్ల పెట్టుబడులపై అదానీ, గ్రీన్‌కో, అరబిందోలతో ఒప్పందం కుదుర్చుకుంది. పంప్ట్ స్టోరేజీ లాంటి వినూత్న విధానాలతో మొత్తంగా 27,700 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ రాష్ట్రంలోకి అందుబాటులోకి రానుంది. గ్రీన్‌కోతో కలిసి తాము ప్రపంచంలోనే తొలిసారిగా గ్రీన్ ఎనర్జీపై ఏపీలో పెట్టుబడుల పెడుతున్నట్టు, ఈ పెట్టుబడులను రెట్టింపు చేస్తున్నట్టు ప్రపంచ ప్రసిద్ధ కంపెనీ ఆర్సెలర్ మిట్టల్ ప్రకటించింది. సంస్థ సీఈఓ ఆదిత్య మిట్టల్ ఏపీలో పారిశ్రామిక విధానాలు చాలా సానుకూలంగా ఉన్నాయని ప్రశంసించారు. స్టీల్‌తో పాటు ఎనర్జీ, నిర్మాణ మైనింగ్, రవాణా, ప్యాకేజింగ్ తదితర రంగాల్లో ఉన్న ఆర్సెలర్ మిట్టల్ గ్రూపుకు వార్షిక ఆదాయం 76.571 బిలియన్ డాలర్లు. ఈ కంపెనీ రాష్ట్రంలోకి తొలి సారిగా గ్రీన్ ఎనర్జీకి వేదికగా చేసుకుంది.

గ్రీన్ ఎనర్జీని వినియోగించుకుని పారిశ్రామిక ఉత్పత్తులు దిశగా మచిలీపట్నంలో ఒక ఎస్ఈజెడ్‌ను తీసుకురానుండడం దావోస్ ఫలితాల్లో ఒకటి. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో ఏస్ అర్బన్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది. గ్రీన్ ఎనర్జీని వినియోగించుకోవడంతో పాటు, అత్యాధునిక పద్ధతుల్లో ఉత్పత్తులు సాధించేందుకు వీలుగా ఈజోన్‌ను అభివృద్ధి చేస్తారు. కాలుష్యాన్ని తగ్గించు కోవడం, పర్యావరణ సమతుల్యతకు పెద్దపీట వేయడం. గ్రీన్ ఎనర్జీని వినియోగించుకోవడం, నాణ్యత పెంచుకోవడం, టెక్నాలజీకి పెద్దపీట వేస్తూ ప్రపంచస్థాయి ఉత్పత్తులు సాధించేలా పరిశ్రమలకు తోడుగా నిలవడానికి అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ దిశగా రాష్ట్ర ప్రభుత్వం లో దావోస్ లో అడుగులు వేసింది. దీనికి సంబంధించి డబ్ల్యూఈఎఫ్‌తో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం డబ్ల్యూఈఎఫ్ నిర్వహించే అనేక కార్యక్రమాలు, ప్రాజెక్టులతో రాష్ట్రానికి మంచి అనుసంధానం ఏర్పడుతుంది. రాష్ట్రంలోని పారిశ్రామిక రంగానికి అత్యాధునికతను కాలుష్యం లేని విధానాలను జోడించడానికి డబ్ల్యూఈఎఫ్ తగిన సహకారాన్ని అందిస్తుంది.

రాష్ట్రంలోకి కొత్తగా 4 పోర్టులు వస్తున్న దృష్ట్యా పోర్టు ఆధారిత పారిశ్రామికీకరణపైనా కూడా దావోస్ సభలోసీఎం దృష్టి పెట్టారు. దస్సాల్ట్ సిస్టమ్స్ , మిట్సుయిఒ.ఎస్.కె.లైన్స్‌తోనూ జరిగిన చర్చల్లో సీఎం ఇవే అంశాలను ప్రస్తావించారు. సముద్ర మార్గం ద్వారా రవాణాను మూడు రెట్లు పెంచే ఉద్దేశ్యంతో ఇదివరకే ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ పాలసీని ప్రభుత్వం ప్రకటించింది. తాము త్వరలో కాకినాడలో కార్యకలాపాలు ప్రారంభిస్తున్నట్లు మిట్సుయి ఒఎస్ కె లైన్స్ లిమిటెడ్ ప్రెసిడెంట్, సీఈవో తనీకషి హసిమొటో ప్రకటించారు. సీఎం విజ్ఞప్తి మేరకు లాజిస్టిక్ రంగాల్లో భాగస్వామానికి సుముఖత వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే ఓడల ద్వారా అత్యధిక మొత్తంలో ఈ సంస్థ సరుకు రవాణా చేస్తోంది.

కాగా రాష్ట్రంలోనే అతిపెద్దనగరం, ప్రభుత్వం కార్యనిర్వాహఖ రాజధానిగా ఎంపిక చేస్తున్న విశాఖపట్నంకు దావోస్ వేదికగా ప్రత్యేక గుర్తింపు లభించింది. హై ఎండ్ టెక్నాలజీ వేదికగా విశాఖ పట్నాన్ని తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి జగన్ ప్రకటించి పారిశ్రామికవేత్తల దృష్టిని ఆకర్షింపచేశారు. ఈ రంగంలో పెట్టుబడులకు ఆహ్వానం పలికారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంతో కలిసి హై ఎండ్ టెక్నాలజీ పై పార్యా ప్రణాళిక రూపకల్పనలో భాగస్వామ్యానికి టెక్ మహీంద్ర అంగీకారం తెలిపింది. కంపెనీ కార్యకలాపాలను విస్తరిం చడంపై కూడా చర్చించారు. విశాఖపట్నాన్ని మేజర్ టెక్నాలజీ హబ్ గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పంతో ఉన్నారని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దాలను కుంటున్నారని టెక్ మహీంద్ర సీఈవో గుర్నాని ముఖ్యమంత్రితో సమావేశం తర్వాత వెల్లడించారు. ఐబీఎం చైర్మన్, సీఈవో అరవింద్ కృష్ణతోనూ ఇవే అంశాలను సీఎం చర్చించారు. ఐటీ రంగంలో కొత్తగా వస్తున్న ఆవిష్కరణలకు, ఆ అంశాల్లో శిక్షణ కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి అంశాలపై వీరితో ప్రధానంగా చర్చలు జరిగాయి. యూనికార్న్ స్టార్టప్స్ వేదికగా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దడానికి సీఎం జగన్ చేసిన ప్రయత్నాలు సఫలీకృతం కానున్నాయి. వివిధ ప్రముఖ సంస్థల వ్యవస్థాపకులు, సీఈఓలతో దావోస్‌లో సీఎం భేటీ అయ్యారు. ఏపీలో విద్యారంగానికి తోడుగా నిలుస్తామని బైజూస్ ప్రకటించింది. పరిశోధక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. కాయిన్ స్విచ్ క్యూబర్ వ్యవస్థాపకుడు, గ్రూప్ సీఈఓ ఆశిష్ సింఘాల్ సీఎం వైయస్ జగన్‌తో భేటీ



# మహా సిటీ

RNI APTEL/2010/34498

Vоume:12 June : 2022 Issue: 1

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44



అయ్యారు. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అదే విధంగా వీహివ్.ఏఐ వ్యవస్థాపకుడు సతీష్ జయకుమార్, కొర్‌సెరా వైస్ ప్రెసిడెంట్ కెవిన్ మిల్స్, ఈజీమై ట్రిప్ సహ వ్యవస్థాసకుడు ప్రశాంత్ పిట్టి, మీషో వ్యవస్థాపకుడు, సీఈఓ విదిత్ ఆత్రేయ సీఎం వైయస్ జగన్‌తో వేర్వేరుగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలకు సంబంధించిన సమాచారాన్ని సీఎం వైయస్ జగన్ వారికి అందజేశారు.

పలు అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంతో పాటు ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాల్లో భాగస్వాములు కావడానికి పలు కంపెనీలు ఆసక్తి వ్యక్తం చేశాయి. విద్యారంగంలో ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఫ్రాన్స్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ సంస్థ దస్సాల్ట్ సిస్టమ్స్ ప్రకటించింది. విశాఖను హైఎండ్ టెక్నాలజీ హబ్‌గా మార్చేలా సహకారం అందించేందుకు టెక్ మహీంద్రా ముందుకొచ్చింది. జపాన్‌కు చెందిన ప్రముఖ లాజిస్టిక్ కంపెనీ మిట్సుయి కాకినాడలో కార్యకలాపాలను ప్రారంభించేందుకు సంసిద్ధత తెలిపింది.

యూనికార్న్ స్టార్టప్స్ వ్యవస్థాపకులు, సీఈఓలతో దావోస్‌లో సీఎం వైయస్ జగన్ భేటీ అయ్యారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మీషో వ్యవస్థాపకుడు, సీఈఓ విదిత్ ఆత్రేయ, బైజూస్ వైస్ ప్రెసిడెంట్ పబ్లిక్ పాలసీ సుష్మిత్ సర్కార్, కాయిన్‌స్విచ్ క్యూబర్ వ్యవస్థాపకుడు, గ్రూప్ సీఈఓ ఆశిష్ సింఘాల్, ఈజీమై ట్రిప్ ప్రశాంత్‌పిట్టి, వీహివ్.ఏఐ వ్యవస్థాపకుడు సతీష్ జయకుమార్, కొర్‌సెరా వైస్ ప్రెసిడెంట్ కెవిన్ మిల్స్ ఉన్నారు. మహీంద్రా గ్రూపు అనుబంధ కంపెనీ అసాగో ఇండస్ట్రీస్ రాష్ట్రంలో రూ.250 కోట్లతో ఇథనాల్ తయారీ యూనిట్ ఏర్పాటు ప్రతిపాదనను సీఎం దృష్టికి తెచ్చింది. ఇథనాల్ యూనిట్ ఏర్పాటుకు అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా సీఎం హామీ ఇచ్చారు. విద్య, నైపుణ్యాభివృద్ధి లాంటి అంశాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో



కలసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఫ్రాన్స్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ సంస్థ దస్సాల్ట్ సిస్టమ్స్ ప్రకటించింది. దావోస్‌లో దస్సాల్ట్ సిస్టమ్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఫ్లోరెన్స్ వెర్జలెన్‌తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్రంలో సరికొత్త ఆవిష్కరణలకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అందించడంతో పాటు పోర్టులను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా సహకారం అందించాలని సీఎం కోరారు. ఏపీలో నైపుణ్యాభివృద్ధి అవకాశాలను మెరుగుపరచడంపై ప్రధానంగా చర్చించినట్లు అనంతరం ఫ్లోరెన్స్ వెర్జలెన్ తెలిపారు. ఏపీతో భాగస్వామ్యానికి సిద్ధంగా ఉన్నామని, విద్యారంగంలో పెట్టుబడులు పెట్టడానికి దస్సాల్ సిస్టమ్స్ ఆసక్తిగా ఉన్నట్లు ఆమె ప్రకటించారు. కొత్త తరహా ఇంధనాలపై కూడా చర్చించామని, త్వరలోనే రాష్ట్రంలో పర్యటించనున్నట్లు ఫ్లోరెన్స్ తెలిపారు. రాష్ట్రంలో వ్యాపార విస్తరణ, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ అంశాలపై హీరో గ్రూపు చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పవన్ ముంజల్‌తో సీఎం జగన్ చర్చించారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీపై ప్రత్యేకంగా దృష్టి పెట్టిన హీరో గ్రూపు అథెర్ ఎనర్జీలో ఇప్పటికే 36 శాతం వాటాను కొనుగోలు చేయడమే కాకుండా తైవాన్‌కు చెందిన బ్యాటరీ టెక్నాలజీ గగొరోలో భాగస్వామిగా చేరింది. ఈ నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, హీరో గ్రూప్ విస్తరణ అవకాశాలపై చర్చలు జరిగాయి.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం...
# కేంద్రం తీరుపై మండిపడ్డ కేసీఆర్




తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఇటీవల వైభవంగా జరుపుకున్నారు. పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో సీఎం కేసీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అంతకుముందు గన్‌పార్కులో అమరవీరులకు నివాళులర్పించారు. రాష్ట్ర అవతరణ వేడుకలు ప్రగతి భవన్‌లో కూడా ఘనంగా జరిగాయి. ప్రగతి భవన్ ఆవరణలో సీఎం కేసీఆర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ గీతం ఆలపించారు. అనంతరం మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు సంతోష్ కుమార్, దీవకొండ దామోదర్ రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, వివేకానంద, సీఎస్ సోమేశ్ కుమార్, డీజీపీ మహేందర్ రెడ్డి, ప్రగతి భవన్ సిబ్బంది పాల్గొన్నారు.

పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ, రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చూపుతున్న వివక్షను దుయ్యబడుతూ, మోదీ ప్రభుత్వం ప్రగతిశీల రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహం అందించాల్సింది పోయి, నిరుత్సాహం కలిగించేలా వ్యవహరించడం విచారకరమన్నారు. తెలంగాణ ఏర్పడిన తొలినాళ్ల నుంచే వివక్ష ప్రారంభమైందని, రాష్ట్ర ఆవిర్భావ వేడుకలైనా జరుపుకోక ముందే ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌కు కట్టబెట్టిందని, దీంతో లోయర్ సీలేరు విద్యుత్ ప్రాజెక్టును మనం కోల్పోయామన్నారు. 'దీంతో కేంద్రం అప్రజాస్వామిక వైఖరిని నిరసిస్తూ బంద్ పాటించాల్సి వచ్చింది. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆనాటి నుంచి నేటివరకూ మన రాష్ట్ర హక్కుల సాధనకు కేంద్రంతో ఏదో రకంగా పోరాటాన్ని కొనసాగించాల్సి వస్తున్నది. ఐదేళ్లపాటు హైకోర్టు విభజన చేయకుండా కేంద్రం తాత్సారం చేసింది. మన హైకోర్టు మనకు ఏర్పాటైన తర్వాత అవసరమైన సిబ్బందిని, నిధులను, భవనాలను సమర్థవంతంగా సమకూర్చుకున్నాం. రాష్ట్రంలో న్యాయవ్యవస్థ బలోపేతానికి చేసిన కృషికి గౌరవ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇటీవల ప్రభుత్వాన్ని ప్రశంసించారు' అని తెలిపారు.

'మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలకు రూ.24 వేల కోట్ల నిధులు ఇవ్వాలని నీతి ఆయోగ్ చేసిన సిఫార్సులను కూడా కేంద్రం ఖాతరు చేయలేదు. కొత్త రాష్ట్రానికి అదనపు నిధులు ఇవ్వాలని నేనే స్వయంగా అనేకమార్లు ప్రధాన మంత్రికి విన్నవించినా ప్రయోజనం శూన్యం. కరోనాతో దేశం ఎంతటి ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్నదో అందరికీ తెలుసు. ఆ క్లిష్ట సమయంలో కూడా కేంద్రం రాష్ట్రాలకు నయాపైసా అదనంగా ఇవ్వలేదు. పైగా న్యాయంగా రావల్సిన నిధులపై కూడా కోత విధించింది. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రంలోని ఆ నాటి 9 ఉమ్మడి జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించింది. కానీ, ఈ జిల్లాలకు రావాల్సిన నిధులు ఇవ్వడంలో తగని జాప్యం చేస్తోంది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పన్ను మినహాయింపుతో పాటు ఇతర ప్రోత్సాహకాలు ఇవ్వాలని ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం పేర్కొంది. కానీ, కేంద్రం చెప్పుకోదగ్గ ప్రోత్సాహకాలు ఏవీ ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీలన్నీ బుట్టదాఖలు చేసింది. బయ్యారం స్టీల్ ప్లాంటు, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీల విషయంలో అతీగతీ లేదు' అన్నారు.

'తెలంగాణలో ఐటీఐఆర్ ఏర్పాటు చేయకుండా కేంద్రం తీరని అన్యాయం చేసింది. ఇది అమలుచేసి ఉంటే ఐటీ రంగం మరింతగా పురోగమించి ఉండేది. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాదిమందికి ఉపాధి అవకాశాలు లభించి ఉండేవి. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం రెండు రాష్ట్రాల్లోని నియోజకవర్గాలను డీలిమిట్ చేయాలని స్పష్టంగా పేర్కొన్నది. కానీ, ఇపుడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ఆ ఊసే ఎత్తకుండా కాలయాపన చేయడాన్ని తెలంగాణ ప్రభుత్వం ఖండిస్తున్నది. ఇటీవల యుద్ధం కారణంగా ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన మన వైద్య విద్యార్థులకు ఎదురైన దుస్థితి మనకు తెలుసు. వీరంతా మన దేశంలోనే వైద్యవిద్య కొనసాగించే విధంగా ఏర్పాట్లు చేయాలని ప్రధానమంత్రికి నేను స్వయంగా లేఖ రాశాను. మన రాష్ట్ర విద్యార్థుల వైద్యవిద్యకు అయ్యే ఖర్చును భరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ తెలియజేశాను. కానీ, కేంద్రం నుంచి దీనికి ప్రతిస్పందన రాలేదు. రాష్ట్ర ప్రభుత్వ విన్నపం బధిర శంఖారావంగా మిగిలిపోవడం విషాదం. ఈ విషయంలో కేంద్రం ఉదాసీనతను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఆక్షేపిస్తున్నది' అన్నారు.

'తెలంగాణ రైతాంగం పండించిన పంటను కొనుగోలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. అసమర్థతతో చేతులెత్తేసింది. తెలంగాణలో రైతులు పండించిన ప్రతి వడ్ల గింజనూ కేంద్రప్రభుత్వం కొనుగోలు చేయాలని నాతో సహా ప్రజాప్రతినిధులందరం కలిసి ధర్నా చేసినం. అయినా ఫలితం లేకపోవడంతో శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలసి ఢిల్లీలో ఒకరోజు జరిపిన నిరశన దీక్షలో నేను స్వయంగా పాల్గొన్నాను. భారతీయ కిసాన్ యూనియన్ నేత రాకేశ్ టికాయత్ కూడా మనకు మద్దతుగా ఈ దీక్షలో పాల్గొన్నారు. ధాన్యం సేకరణపై 24 గంటల్లో ఓ నిర్ణయం తీసుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తే సానుకూలంగా జవాబు రాలేదు. స్పందన లేదు' అన్నారు. ఇలాగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరువల్ల రాష్ట్రానికి ఎంతో అన్యాయం జరుగుతోందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై వివక్ష చూపకుండా అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.



వాషింగ్టన్ డీసీ మేయర్ మురీల్ బౌజర్ ను ఆటా కాన్ఫరెన్స్ కు ఆహ్వానించిన ఆటా ప్రెసిడెంట్ మరియు టీమ్

# తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖులకు ఆటా ఆహ్వానం














# ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు

యుగ పురుషుడు విశ్వ విఖ్యాత నవరస నటనా సార్వభౌమ నటరత్న పద్మశ్రీ డా .శ్రీనందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాలను అమెరికాలో వివిధ నగరాల్లో ఘనంగా నిర్వహించారు. వర్జీనియాలో శ్రీనివాస్ ఉయ్యూరు ఆధ్వర్యంలో జరిగిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో పలువురు ప్రముఖులు తెలుగు రాష్ట్రాల నుంచి హాజరయ్యారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, మన్నవ సుబ్బారావు, ఎలిమినేటి సందీప్ రెడ్డి, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, గుమ్మడి గోపాలకృష్ణ, మండలి బుద్ధ ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఎన్టీఆర్ అభిమానులు, శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తులు కలిసి నిర్వహించిన శ్రీనివాస కళ్యాణం వైభవంగా జరిగింది. భక్తులంతా ఇందులో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలను అందుకున్నారు. రక్తదానశిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. పలు ఆటల పోటీలను కూడా నిర్వాహకులు నిర్వహించారు. ఈ శతజయంతి వేడుకల్లో ఫస్ట్ ఎయిడ్, సిపిఆర్ ట్రైనింగ్‌ను కూడా ఏర్పాటు చేసారు.

**లాస్ ఏంజెల్స్‌**లో కూడా మే 28న విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలు శరత్ కామినేని నివాసంలో ఘనంగా జరిగాయి. సినీ నటులు మాగంటి మురళీమోహన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజకీయ పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా జరిగిన ఈ వేడుకలకు ఎన్టీఆర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇండియా నుండి జూమ్ ద్వారా పురంధరేశ్వరి మాట్లాడుతూ, ఎన్టీఆర్ అభిమానులందరు తమ ఆత్మ బంధువులంటూ తండ్రితో తనకు ఉన్న అనుబంధాన్ని ఆత్మీయతను గుర్తు చేసుకున్నారు. ప్రముఖ నిర్మాత అశ్వినీ దత్, వై.వీ.ఎస్.చౌదరి తదితరులు కూడా ఎన్టీఆర్‌తో తమకు ఉన్న అనుభవాలను అభిమానులతో పంచుకున్నారు.



**వాషింగ్టన్ డీసీ**లో భాను మాగులూరి అధ్యక్షతన ఎన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు కేక్ కటింగ్‌తో ప్రారంభించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ.. తెలుగుజాతి గుండెచప్పుడు ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. నందమూరి తారక రామారావు జయంతి వేళ సంబరాలు అంబరాన్నం టుతున్న సమయంలో, ఆయన స్మరణం సదా సంతోషదాయక మన్నారు. నూతక్కి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. రాజకీయాలను జనం మెచ్చేలా ప్రభావితం చేయడంలో కీలక పాత్ర పోషించిన తొలి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని చెప్పారు. రాజకీయాలు వృత్తి, వ్యాపారాలుగా మారిన నేపథ్యంలో సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చి, ప్రజాసేవకు పాతరేసిన తరుణంలో ఎన్టీఆర్ నీతి, నిజాయతీ, పట్టుదల, సాహసం ప్రతిఒక్క తెలుగువాడు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గుంటూరు మిర్చి యార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ.. రాజకీయాలలో ఉన్నది పుష్కర కాలమే అయినా ప్రజల మదిలో చెరగని ముద్ర వేసిన ఎన్టీఆర్ ఖ్యాతిని, చరిష్మాను ప్రపంచ దేశాలు కొనియాడాయని తెలిపారు. జాతి నిర్మాణం వైపు ప్రజలను జాగృతం చేసి తన ఆలోచనలు, ఆవేశంతో నేటి తరానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు.

**డెలవేర్** రాష్ట్ర కౌన్సిలర్లు సత్యా పొన్నగంటి, సుధాకర్ తురగ, శ్రీధర్ ఆలూరు, విశ్వనాథ్ కోగంటి ఆధ్వర్యంలో మిడిల్ టౌన్‌లోని సత్యా పొన్నగంటి స్వగృహంలో మహానటుడు, నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు గారి శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన కళారంగానికి, రాష్ట్ర ప్రజానీకానికి చేసిన ఇతోధికసేవలను పలువురు కొనియాడి మరోసారి ఎన్టీఆర్‌ను జ్ఞాపకం చేసుకోవటం జరిగింది. ఆంధ్రరాష్ట్రం ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ఆ మహానుభావుని ఆశయాలకు పునరంకితమవుతూ మన దార్శనికుడు చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రిగా తీసుకురావటానికి తీవ్ర కృషి చేయాలనీ, అలాగే చేస్తామంటూ సభికులందరూ ముక్తకంఠంతో ప్రతిన పూనటం జరిగింది.

**బే ఏరియాలో** ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు జరిగాయి. దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగు వారి ఆత్మగౌరవ నినాదాన్ని దశ దిశలా చాటిన తెలుగు తేజం.. ఎన్టీఆర్ జయంతి వేడుకలను బే ఏరియాలోని ఎన్నారైలు ఘనంగా నిర్వహించారు. సినీ రంగంలో తనదైన



శైలిలో ఆ చంద్రతారార్కం నిలిచే కీర్తిని సొంతం చేసుకున్న అన్నగారు ఆ తర్వాత కాలంలో టీడీపీని స్థాపించి.. తెలుగు వారి కీర్తిని, ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు. అన్నగారి జయంతిని పురస్కరించుకుని మే 28న కాలిఫోర్నియాలోని బే ఏరియాలో ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. భక్త భల్లా వ్యాఖ్యాతగా ఈ కార్యక్రమాన్ని నడిపించి తన ట్రేడ్ మార్క్ పంచులతో అన్నగారి మీద తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. రజనీకాంత్ కాకర్ల తనదైన శైలిలో ప్రసంగించారు. ప్రకాశం జిల్లా వాసి వెంకట్ అడుసుమిల్లి తన సొంత గ్రామంలో ఒంగోలు మహానాడు జరగడం పట్ల హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అన్నగారి మేలు మలుపులను విజయకృష్ణ గుమ్మడి, కృష్ణ గొంపా తదితరులు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ దొడ్డపనేని, భక్త భల్లా, రజనీకాంత్ కాకర్ల, విజయకృష్ణ గుమ్మడి, క్రిష్ణ గొంపా, కళ్యాణ్ వీరపనేని, వెంకట్ అడుసుమిల్లి, గాంధి పాపినేని, భరత్ ముప్పిరాళ్ల, భాస్కర్ మొలకలపల్లి, భాస్కర్ వల్లభనేని, అజయ్, లక్ష్మణ్ పరుచూరి, సతీష్ బోళ్ల, సందీప్ ఇంటూరి, లియోన్ బోయపాటి, సుధీర్ ఉన్నం, శ్రీనివాస్ తడపనేని, శ్రీధర్ రావుల, కళ్యాణ్, తిరుపతి రావు, సాయి యనమదల, రవి ఆలపాటి, వర్మ, భరణి, సత్య తదితరులు పాల్గొన్నారు.

షార్లెట్ ఎన్నారైటీడిపి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు నిర్వహించారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారకరామారావు శతజయంతి వేడుకలు షార్లెట్ ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో జరిపారు. మే 28, అన్నగారి జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో శత జయంతి వేడుకలను ప్రారంభించారు. మే 28వ తేదీకి అన్నగారు జన్మించి 99 ఏళ్లు పూర్తి అయ్యాయి. ఈ క్రమంలో వచ్చే ఏడాది మొత్తం.. శత జయంతిని ఘనంగా నిర్వహించాలని టీడీపీ నిర్ణయించింది.

**షార్లెట్‌**లోని ప్రొవిడెన్స్ పాయింట్ క్లబ్ హౌస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుంచి మాజీ మంత్రి కొల్లు రవీందర్, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఎంవీఎస్ఎన్ రాజు,









టీడీపీ ఎన్నారై విభాగం సమన్వయకర్త జయరాం కోమటి పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు.. వారి కుటుంబ సభ్యులకు కూడా హాజరయ్యారు. కార్యక్రమాన్ని నిర్వహించిన వారిలో చందు గొర్రెపాటి, బాలాజీ తాతినేని, శ్రీనివాస్ పాలడుగు, లోహిత్ నన్నపనేని, నాగ పంచుమర్తి, రంగనాథ్ వీరమాచనేని తదితరులు ఉన్నారు. సమన్వయ కర్తలుగా కిరణ్ గోగినేని(అట్లాంటా), శ్రీనివాస్ (అర్మంద) వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అన్నగారి దివ్య స్మృతులను ప్రతి ఒక్కరూ సమర్పించుకున్నారు. శత జయంతి వేడుకలను ఏడాది పాటు నిర్వహించాలని, నిర్ణయించారు. ఎన్టీఆర్ స్ఫూర్తిగా వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయాలని తీర్మానం చేశారు.

**కువైత్‌లో...**

కువైత్‌లో ప్రవాసాంధ్ర తెలుగుదేశం పార్టీ అభిమానులు స్థానికంగా మహానాడు, ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అక్కిలి నాగేంద్రబాబు అధ్వర్యంలోని ఎన్నారై తెలుగుదేశం, కువైట్ నిర్వహించిన మహానాడుకు భారీ స్పందన లభించింది. కార్యక్రమానికి రాజంపేట నియోజకవర్గం ఇన్ చార్జి , తెదేపా ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగళ్ రాయుడు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరులైన నాయకులకు, కార్యకర్తలకు, ఇతరులకు సంతాప సూచకంగా సభకు హాజరైన ప్రతినిధులు, పరిశీలకులు, అతిథులు మహాసభలో మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారని ఎన్నారై తెలుగుదేశం కువైత్ అధ్యక్షులు అక్కిలి నాగేంద్ర బాబు తెలిపారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ రాజు, బలరాం నాయుడు, కె. నరసింహ నాయుడు, యనిగల బాలకృష్ణ, సాయి సుబ్బారావు, కె. పార్థసారది, రత్నం నాయుడు తుమ్మల, ప్రసాద్ పాలేటి, ఆవుల చిన్నయ్య యాదవ్, ఈరాతి శంకరయ్య, శీను, గుండయ్య నాయుడు, పసుపులేటి విజయకుమార్, పసుపులేటి మల్లికార్జున, పసుపులేటి వెంకట రమణ, రాచూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ‘తానా’ కొవిడ్ సామగ్రి అగ్నికి ఆహుతి...విచారం వ్యక్తం చేసిన తానా నాయకులు

కొవిడ్ నేపథ్యంలో ప్రజలకు పంపిణీ చేసేందుకు వీలుగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సేకరించి పంపించిన సుమారు రూ. 11 కోట్ల విలువైన రక్షణ సామగ్రి అగ్నికి ఆహుతైపోయింది. విశాఖపట్నం పెదగంట్యాడలో శ్రావణి షిప్పింగ్ గోదాములో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో శానిటైజర్లు, గ్లౌజులు, మాస్క్‌లు, ఇతర సామగ్రి దగ్ధమైనట్లు వార్తలు వచ్చింది. గతేడాది డిసెంబరులో కెనడా నుంచి రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా ఈ సామగ్రిని దిగుమతి చేసుకున్నట్లు సొసైటీ రాష్ట్ర ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య కేంద్రాలకు గవర్నర్ చేతుల మీదుగా పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరగడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సరకు తీసుకురావడానికి, ఇక్కడ గోదాములో భద్రపరచడానికి అవసరమైన అనుమతుల్లో జాప్యం వల్ల పంపిణీ ఆలస్యమైందన్నారు. ఈ విషయాన్ని తానా సభ్యుల దృష్టికి తీసుకెళ్లామని ఆయన చెప్పారు.



**తానా నాయకుల విచారం**

తానా నాయకులు ఈ అగ్ని ప్రమాదంపై స్పందిస్తూ, ప్రజాసేవ కోసం ఉద్దేశించినవి ఇలా బుగ్గి అయిపోవడం దుర దృష్టకరమని పేర్కొన్నారు. అయితే.. ఈ ఘటన పూర్వాపరాలు తెలుసుకోకుండా కొందరు దుష్ప్రచారానికి దిగడం సబబు కాదని వ్యాఖ్యానించింది. ఈ మేరకు తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి, చైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ ఓ ప్రకటన విడుదల చేశారు.

తెలుగు రాష్ట్రాలకు కొవిడ్ సంబంధిత సహాయసామాగ్రిని అందించేందుకు తాము 2021 జూన్‌లో కార్యరంగంలోకి దిగామని తానా అధ్యక్షుడు, చైర్మన్‌లు పేర్కొన్నారు. నార్త్ వెస్ట్ మెడికల్స్(చికాగో) సహకారంతో మెడికల్ సామాగ్రి కొనుగోలు చేసి హపగ్ లాయిడ్ సంస్థతో వాటిని ఇండియాకు పంపించేందుకు నిర్ణయించామన్నారు. హపగ్‌తో ఆగస్టులో ఒప్పందం కుదిరిందన్నారు. ఆ తరువాత కొన్ని అవాంతరాలు ఏర్పడ్డాయని, వాటిని అధిగమించి చివరకు అక్టోబర్‌లో సామాగ్రిని విశాఖకు పంపించా మన్నారు. 2022 జనవరిలో అవి విశాఖ పోర్టుకు చేరుకున్నా యన్నారు. పోర్టులో స్థలం లేకపోవడంతో కొంత ఆలస్యం జరిగిందన్నారు. ఆ తరువాత కస్టమ్స్ క్లియరెన్స్ పొందే క్రమంలో మరికొంత ఆలస్యమైందన్నారు. మరోవైపు.. సామాగ్రిని వివిధ ప్రాంతాలకు తరలించేందుకు రెడ్‌క్రాస్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామ న్నారు. అయితే.. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో సంభవించిన తుఫాను కూడా ఆలస్యానికి కారణమైందన్నారు. మే నెలలో పంపిణీ ప్రణాళిక రూపొందించామని, ఆ తరువాత సామాగ్రిని రెడ్‌క్రాస్‌కు అందించామన్నారు. ఈ క్రమంలో సహాయ సామాగ్రిని విశాఖ గాజువాకలోని శ్రావణ్ షిప్పింగ్ సంస్థకు తరలించినట్లు పేర్కొన్నారు. జూన్ రెండో వారంలో ఏపీ గవర్నర్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిం చాలనుకున్నామని, ఈలోపే జూన్ 1న అగ్నిప్రమాదం జరిగిందని విచారం వ్యక్తం చేశారు. మంటల్లో కాలిపోయిన సామాగ్రికి సంబంధించిన ఇన్సూరెన్స్ విషయమై రెడ్‌క్రాస్‌తో చర్చిస్తున్నామని చెప్పారు. ఉన్నత లక్ష్యంతో తలపెట్టిన కార్యక్రమం ఇలా ఆగిపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. కానీ.. ఈ వాస్తవాలు తెలుసుకోకుండా కొందరు దుష్ప్రచారానికి దిగడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

# అంగరంగ వైభవంగా జరిగిన టిటిఎ కన్వెన్షన్ వేడుకలు







తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యూజెర్సిలో మే 27 నుంచి 29వ తేదీ వరకు జరిగిన టిటిఎ మెగా కన్వెన్షన్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. టిటిఎ అధ్యక్షుడు మోహన్ రెడ్డి పాటలోళ్ళ, కాన్ఫరెన్స్ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్ గనగోని ఆధ్వర్యంలో కన్వెన్షన్ కమిటీ సభ్యుల ప్రణాళికలతో, దాతల సహకారంతో ఈ వేడుకలను విజయ వంతంగా నిర్వహించారు. న్యూజెర్సీ కన్వెన్షన్ సెంటర్లో 27వ తేదీ రాత్రి బాంక్వెట్ కార్యక్రమంతో వేడుకలు ప్రారంభమ య్యాయి. మహాగణపతి నృత్యగీతంతో కార్యక్రమాలు ప్రారంభిం చారు. నృత్యమాధవి స్కూల్ ఆఫ్ డ్యాన్స్‌కు చెందిన శ్రీమతి దివ్యఏలూరి శిష్యులు ఈ నృత్యగీతాన్ని చేశారు. తరువాత విశిష్ట ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను అందజేశారు. కన్వెన్షన్ ను పురస్కరించుకుని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ప్రతిబింబించే విధంగా పరిసరాలను తీర్చిదిద్దారు బ్యాంక్వెట్ విందులో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. తెలంగాణాకు చెందిన ఎంపీలు డి అరవింద్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రేవంత్ రెడ్డి వివిధ పార్టీల నాయకులు డీకే అరుణ, మధుయాష్కి, మంత్రి జగదీశ్వర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. టిటిఎ వ్యవస్థాపక అధ్యక్షుడు పైళ్ల మల్లారెడ్డి, అధ్యక్షుడు మోహన్ రెడ్డి పాటలోళ్ళ, కాన్ఫరెన్స్ కమిటీ కన్వీనర్ గనగొని శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. యాంకర్ సుమ సంధానకర్తగా వ్యవహరించారు. చివరన ప్రముఖ సంగీత దర్శకుడు కోటి ఆధ్వర్యంలో సంగీత విభావరి నిర్వహించారు. ఎంతగానో ఆకట్టుకున్న ఈ సంగీత విభావరి టిటిఎ బాంక్వెట్ కార్యక్రమంలో హైలైట్‌గా నిలిచింది.


టిటిఎ కన్వెన్షన్ వేడుకల్లో భాగంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను అందరినీ ఎంతగానో అలరించాయి. కల్చరల్ చైర్ అశోక్ చింతకుంట ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. తెలంగాణ వైభవాన్ని సాంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా ప్రదర్శించిన స్వాగత నృత్యం గీతం అలరించింది. జొన్నవిత్తుల, వడ్డేపల్లి కృష్ణ దీనిని రూపొందించారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అలరించాయి. సినీ కళాకారులతోపాటు జబర్దస్త్ టీమ్‌కు చెందిన కళాకారులు కూడా తమవంతుగా ఎన్నారైలను ఈ కన్వెన్షన్‌లో అలరించారు. జబర్దస్త్ కళాకారులు అభి, రాఘవ తమ కళా ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు. తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ మెగాకన్వెన్షన్‌ను పురస్కరించుకుని వందేమాతరం శ్రీనివాస్ మ్యూజిక్ సమకూర్చిన వడ్డేపల్లి కృష్ణ, జొన్నవిత్తుల రచించిన స్వాగత గీతం పలువురి ప్రశంసలను అందుకుంది. ఈ స్వాగతగీతాన్ని దాదాపు 50 మందికిపైగా మహిళలు, చిన్నారులు పాడారు.

టిటిఎ ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు ఉదయం వేదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అమెరికాలో తొలిసారిగా ఈ కళ్యాణం జరగడంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కళ్యాణం లో పాల్గొన్నారు. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని తరించారు.

కన్వెన్షన్‌లో హైలైట్‌గా తెలంగాణ కళా ప్రదర్శన రూపకం నిలిచింది. తెలంగాలోని ప్రముఖ కళలను ఇందులో ప్రదర్శించారు. లంబడా, గుస్సాడి, థింసా, పేరిణి, బుర్రకథలు ఇతర కళా రూపాలతో ఈ తెలంగాణ కళా ప్రదర్శన సాగింది. తెలంగాణ వైభవం పేరుతో మరో డ్యాన్స్ బ్యాలెట్ కూడా ఈ మెగా కన్వెన్షన్‌లో హైలైట్ అయింది. తెలంగాణ కవులు, కళాకారులు, పుణ్య క్షేత్రాలు, తెలంగాణ స్వాతంత్ర్యసమర యోధులతో ఈ డ్యాన్స్ బ్యాలెట్‌ను తయారు రూపొందించి ప్రదర్శించారు. జొన్నవిత్తులగారు రాసిన ఈ రచనకు వందేమాతరం శ్రీనివాస్ సంగీతం అందించారు.

న్యూజెర్సి టిటిఎ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన పొలిటికల్ ఫోరం కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. తెరాస ఆలేరు ఎమ్మెల్యే సునీత, కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీ మధుయాష్కి, భాజపా నేత ప్రదీప్ రెడ్డి, తెరాసకు చెందిన నల్గొండ జిల్లా నేత మహేందర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. టిటిఎ ప్రెసిడెంట్ ఎలక్ట్ వంశీరెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఫోరం కన్వీనర్ భాస్కర్ స్వాగతం పలికారు.

కన్వెన్షన్ చివరిరోజున ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలు వచ్చినవారిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రముఖ రచయిత జొన్నవిత్తుల రచించిన తెలంగాణ వైభవం నాట్య రూపకాన్ని వందేమాతరం శ్రీనివాస్ ఆలపించారు. నాట్య విద్యార్థులు ఈ రూపకాన్ని ప్రదర్శించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కన్వెన్షన్‌లో హైలైట్‌గా నిలిచిన ప్రముఖ సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ సంగీత విభావరి ఎంతోమందిని ఉత్సాహపరిచింది.



TTA కాన్ఫరెన్స్‌లో సందడి చేసిన టిపిసిసి నాయకులు రేవంత్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరియు ఎన్ఆర్ఐ కాంగ్రెస్ నేతలు

# రాజమౌళి మరో పాన్ఇండియా సినిమా



తెలుగు సినిమాను పాన్ ఇండియా సినిమాగా ఎదగడానికి పునాదులు వేసిన దర్శకుడు ఎస్ఎస్. రాజమౌళి. ఇటీవలే ఆయన రూపొందించిన ఆర్ఆర్ఆర్ ప్రపంచవ్యాప్తంగా 11 వందల కోట్లు వసూలు చేసింది. ఓటీటీలో రిలీజ్ చేయగా నాన్ ఇంగ్లీష్ సినిమాల్లో అత్యధిక గంటలు వీక్షించిన చిత్రంగా నిలిచింది. ఇకపోతే రాజమౌళి తదుపరి చిత్రంపై మళ్లి సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈసారి ఆయన హీరో మహేష్‌బాబు. మాస్ ఫాలోయింగ్ అత్యధికంగా ఉన్న సూపర్‌స్టార్ మహేష్‌తో రాజమౌళి ఎలాంటి సినిమా తీయబోతున్నాడనే దానిపై చర్చ జరుగుతోంది. ఆఫ్రికాలో ఫారెస్ట్ నేపథ్యంలో తీస్తారని కూడా అంటున్నారు. ఇకపోతే మహేష్, రాజమౌళి సినిమా పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతుంది. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్ పేరు ప్రచారంలోకి వచ్చింది. బాలీవుడ్ నటి శ్రద్ధాకపూర్ నాయికగా నటించే అవకాశం ఉందని అంటున్నారు. ప్రభాస్‌తో సాహోలో నటించిన ఈ అమ్మడు మహేష్ సినిమాలో కూడా నటించే ఛాన్స్ ఉంది. ప్రస్తుతానికి శ్రద్ధాకపూర్ పేరు ప్రచారంలో ఉంది. దీనిపై చిత్ర బృందం నుండి స్పష్టత రావాల్సి ఉంది. ఇకపోతే రాజమౌళి, మహేష్ సినిమా పాన్ ఇండియా కాబట్టి కచ్చితంగా బాలీవుడ్ నటినే ఎంపికచేస్తారని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# ఘనంగా నయన్, విఘ్నేష్ పెళ్లి

కోలీవుడ్‌లో మరో ప్రేమ జంట ఒక్కటైంది. ఏడేళ్ల నుంచి ప్రేమలో మునిగి తేలిన నటి నయనతార, దర్శకుడు విఘ్నేశ్ శివన్ వివాహం ఘనంగా జరిగింది. ఏడేళ్ల పాటు ప్రేమలో ఉన్న వీరిద్దరు.. ఎట్టకేలకు వివాహ బంధంతో ఒక్కటయ్యారు. మహాబలిపురంలోని ఓ ప్రముఖ హోటల్‌లో జరిగిన వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, సన్నిహితులు మాత్రమే హాజరయ్యారు. విఘ్నేశ్ శివన్ తమ పెళ్లి ఫొటోను సోషల్ మీడియలో షేర్ చేసుకున్నారు. ప్రేమగా నయన్‌ను విఘ్నేశ్ ముద్దాడగా.. నయన్ మురిసిపోయింది. అతి కొద్దిమంది అతిథులు, కుటుంబ సభ్యుల మధ్య విఘ్నేశ్-నయన్ ఒక్కటయ్యారు. హిందూ సంప్రదాయ పద్ధతిలో వివాహం జరిగింది. ఈ వేడుకకు తమిళ సూపర్ స్టార్ రజనీ కాంత్ తదితరులు హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా తాళి అందుకున్న విఘ్నేశ్.. తన ప్రేయసి నయన్ మెడలో మూడుముళ్లు వేశారు. కొత్త జంటకు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు కొత్తజంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు.





# మంచు విష్ణు 'జిన్నా'

మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రానికి 'జిన్నా' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఇందులో ఆయన గాలి నాగేశ్వరరావు అనే మాస్ క్యారెక్టర్‌ను చేస్తున్నారు. డా. మంచు మోహన్ బాబు ఆశీస్సులతో అవరామ్ భక్త మంచు సమర్పణలో 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై విష్ణు మంచు హీరోగా ఈషాన్ సూర్య దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాకి కథ, స్క్రీన్ ప్లే తో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు కోన వెంకట్. డాషింగ్ సినిమాటోగ్రాఫర్ చోటా.కె.నాయుడు కెమెరామ్యాన్ గా, భాను, నందు డైలాగ్స్ అందిస్తున్న ఈ సినిమాకి అనూప్ రూబెన్స్ సంగీతం సమకూర్చుతున్నారు. జి.నాగేశ్వరరెడ్డి మూల కథ అందించారు.

డైనమిక్ స్టార్ విష్ణు మంచు హీరోగా నటిస్తున్న తాజా సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోన్న విషయం తెలిసిందే. ఇది విష్ణు కి 19వ సినిమా. ఈ సినిమాలో 'గాలి నాగేశ్వరరావు' అనే మాస్ క్యారెక్టర్ చేస్తున్నారు విష్ణు. ఈ క్యారెక్టర్ రివీల్ చేసినప్పట్నుంచి సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. పాయల్ రాజ్ పుత్, సన్నీలియోన్ వంటి తారలు యాడ్ అవ్వడం సినిమాకి స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది. ఈ సినిమా ప్రమోషన్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న విష్ణు మంచు సినిమా టైటిల్ ని కూడా వెరైటీ గా రివీల్ చేసారు. సునీల్, కోన వెంకట్, ఛోటా.కె.నాయుడు, అనూప్ రూబెన్స్, ఇషాన్ సూర్య తో కలిసి సరదాగా చిట్ చాట్ చేస్తూ, ఫైనల్ గా 'జిన్నా' అనే టైటిల్ ని అనౌన్స్ చేసి వీడియోని విడుదల చేసారు. గాలి నాగేశ్వరరావు వంటి మాస్ క్యారెక్టర్ చేయడంతో పాటు 'జిన్నా' టైటిల్ ఈ సినిమాకి ఖరారు చేయడంతో సినిమాపై మరిన్ని అంచనాలు పెరిగాయి.

# మళ్లీ కలెక్షన్ల బాట పట్టిన తెలుగు సినిమాలు




అటు ఓవర్సీస్‌లోనూ, ఇటు మన దేశంలోనూ తెలుగు సినిమా ఇప్పుడు సత్తా చాటుతోంది. గత ఏడాది 'జాతిరత్నాలు' 'వకీల్ సాబ్' 'లవ్ స్టోరీ' 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' 'అఖండ' 'పుష్ప: ది రైజ్' 'శ్యామ్ సింగరాయ్' వంటి పలు తెలుగు సినిమాలు కలెక్షన్లకు బాటలు వేశాయి. 2022 ప్రారంభంలో వచ్చిన అక్కినేని మల్టీస్టారర్ 'బంగార్రాజు' సిద్దు జొన్నలగడ్డ 'డీజే టిల్లు' సినిమా అంచనాలకు మించి ఓవర్సీస్‌లోనూ, ఇక్కడా వసూళ్ళు రాబట్టింది. పవన్ కళ్యాణ్ 'భీమ్లా నాయక్' మూవీ మంచి కలెక్షన్స్ అందుకుంది. రాజమౌళి దర్శకత్వంలో ఎన్టీఆర్ – రామ్ చరణ్ హీరోలుగా తెరకెక్కిన 'ఆర్.ఆర్.ఆర్' సినిమా భారీ వసూళ్లతో.. పాండమిక్ తర్వాత ఓవర్ సీస్ లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన తెలుగు సినిమాగా నిలిచింది. మహేష్ బాబు 'సర్కారు వారి పాట' సినిమా ఓవర్సీస్ లో ఆయన స్టార్ పవర్ ఏంటో మరోసారి చూపించింది. డివైడ్ టాక్ – యావరేజ్ రివ్యూలతో 2 మిలియన్లకు పైగా వసూలు చేసింది. ఇక మహేష్ నిర్మాణంలో అడివి శేష్ హీరోగా రూపొందిన 'మేజర్' సినిమా యూఎస్ లో స్ట్రాంగ్ గా నిలబడింది. అలానే వెంకటేష్ – వరుణ్ తేజ ప్రధాన పాత్రల్లో నటించిన 'ఎఫ్ 3' సినిమా కూడా ఆశించిన స్థాయిలో కలెక్షన్స్ అందుకుంది. డబ్బింగ్ చిత్రాలలో 'కేజీఎఫ్ 2' 'విక్రమ్' 'బీస్ట్' సినిమాలు అక్కడ మంచి వసూళ్ళు రాబట్టాయి.

అలాగే ప్రతి సంవత్సరం ఇండియన్ బాక్సాఫీస్ వద్దకు కొన్ని వందల సినిమాలు వస్తాయి. వాటిల్లో కొన్ని ఫ్లాప్ అయినా కొన్ని యావరేజ్ గా నిలిచినా కొన్ని సినిమాలు మాత్రం వందల కోట్ల వసూళ్లతో బ్లాక్ బస్టర్ గా నిలుస్తాయి. ఒక ఏడాదిలో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమా ఏది అనే విషయాన్ని సహజంగా ఆ ఏడాది చివర్లో చర్చించుకుంటాం. కాని 2022 సంవత్సరం ఇంకా సగంకు పైగా ఉండగానే ఈ ఏడాది బిగ్గెస్ట్ సినిమా ఏంటో తేలిపోయింది. ఈ ఏడాది బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ సినిమా గా కేజీఎఫ్ 2 నిలువబోతుంది. ఈ ఏడాదిలో ఇంకా ఏడు నెలల సమయం ఉంది. ఈ ఏడు నెలల సమయంలో వందల సినిమాలు వస్తాయి. అవేవీ కూడా కేజీఎఫ్ 2 ను క్రాస్ చేయలేవు అంటూ బల్లగుద్ది మరీ సినీ విశ్లేషకులు మరియు మీడియా వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో క్రేజీ సినిమాలు బాక్సాఫీస్ వద్ద సందడికి సిద్దం అవుతున్నాయి. కాని కేజీఎఫ్ 2 ను బీట్ చేసే సత్తా ఉన్న సినిమాలు లేవు.



గోపీచంద్ రాశిఖన్నా హీరో హీరోయిన్ గా దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న చిత్రం పక్కా కమర్షియల్, ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి సినిమా జులై 1న విడుదలవుతున్నట్టు ప్రకటించారు

## అనిల్ రావిపూడి దర్శకత్వంలో క్రేజీ కాంబినేషన్ కుదిరింది





టాలీవుడ్‌లో మరో క్రేజీ కాంబినేషన్ కుదిరింది. బాలకృష్ణ హీరోగా దర్శకుడు అనిల్ రావిపూడి ఓ సినిమా తెరకెక్కించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఎన్‌బీకే 108గా పిలిచే ఈ చిత్రాన్ని ప్రకటించారు. బాలకృష్ణతో సినిమా చేయబోతున్నట్లు ఇటీవల తన 'ఎఫ్ 3' సినిమా ప్రచార కార్యక్రమాల్లో వెల్లడించారు దర్శకుడు అనిల్ రావిపూడి. అటు బాలకృష్ణ కూడా అనిల్‌తో సినిమా చేస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ్ రామ్ హీరోగా అనిల్ రావిపూడి తన తొలి సినిమా 'పటాస్' విజయవంతం అయినప్పటి నుంచే బాలకృష్ణతో ఓ భారీ ప్రాజెక్ట్ చేయాలని అనుకుంటున్నారు. ఇప్పుడు అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాకు నిర్మాణ సంస్థను ఇతర నటీనటుల, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. ప్రస్తుతం బాలకృష్ణ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు.

# హెచ్ఎండిఏ భూముల వేలం...ప్రభుత్వానికి ఆదాయం




హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ నేరుగా స్థలాలను డెవలప్ చేసి ప్లాట్లుగా వేలం వేస్తోంది. దీంతో ప్రభుత్వానికి కాసుల వర్షం కురుస్తోంది. కోకాపేట్, ఉప్పల్ భగాయత్ ప్లాట్ల వేలంలో ఎక్కువ ధరలు రావడంతో హెచ్ఎండీఏ నగర శివారుల్లో మరో రెండు వెంచర్లలో ప్లాట్ల వేలానికి రంగం సిద్ధం చేసింది. రంగారెడ్డి జిల్లాలోని తొర్రూరులో 117 ఎకరాలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బహదూర్‌పల్లిలో 40 ఎకరాల్లో రెండు వెంచర్లను డెవలప్ చేసింది. తొర్రూర్‌లో తొలిదశలో 30 ఎకరాల్లో 223 ప్లాట్లను అభివృద్ధి చేసి అమ్మకానికి పెట్టింది. బహదూర్‌పల్లిలో 40 ఎకరాల్లో 101 ప్లాట్లను అమ్మేందుకు సిద్ధమైంది. మార్కెట్ లో రియల్ ఎస్టేట్ కు ఉన్న పాజిటివ్ టాక్‌ను దృష్టిలో పెట్టుకొని హెచ్ఎండీఏ వ్యవసాయానికి పనికిరాని భూములను రైతుల నుంచి ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో తీసుకుంటోంది. వాటిని డెవలప్ చేసి అమ్మకానికి పెడితే హాట్ కేకుల్లా అమ్ముడుపోతున్నాయి. మరోవైపు ప్రభుత్వ సంస్థే భూములు అమ్ముతుం దనడంతో కొనుగోలుదారుల్లో ఆసక్తి పెరిగింది. ప్రైవేటు సంస్థల చిక్కుల ఎందుకు అనుకునే వారు హెచ్ఎండీఏ ప్లాట్ల వైపు చూస్తున్నారు. హెచ్ఎండీఏ ప్లాట్లకు ఎందుకు డిమాండ్ ఉందో తెలుసా..! ల్యాండ్ వివాదాలు ఉండవని.. పర్మిషన్లు ఇచ్చే సంస్థే నేరుగా అమ్ముతుండటంతో పర్మిషన్లకు ధోకా ఉండదని. అంతే కాదు క్లియర్ టైటిల్ ఉంటుందనే భరోసా ఈ ప్లాట్లు కొనేందుకు ఎగబడుతున్నారు. లిటిగేషన్ ల్యాండ్ సేఫ్ అని సై అంటున్నారు. అందులోనూ తక్కువ ధరలో వస్తే సొంతింటికల నిజం చేసుకోవచ్చని సామాన్యులు.. కాస్తో కూస్తో కూడబెట్టుకున్నది ఎలాంటి చిక్కులు లేకుండా ఇన్వెస్ట్ చేసుకోవచ్చని మధ్యతరగతివాళ్లు ఇటువైపు చూస్తున్నారు. కోకాపేట్, ఉప్పల్ భగాయత్ ప్లాట్ల వేలంతో హెచ్ఎండీఏకు మంచి పేరువచ్చింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ ఆధ్వర్యంలో హెచ్ఎండీఏ ఆ రెండు ప్లాట్ల వేలంను సమర్థంగా నిర్వహించి ప్రభుత్వ ఖజానాకు కోట్లు కురిపించింది. దీంతో గతంలో రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ కింద ప్రభుత్వం తీసుకున్న భూములు అన్యాక్రాంతం కాకుండా చూసేందుకు కేబినెట్ సబ్ కమిటీ వాటిని అమ్మాలని నిర్ణయం తీసుకుంది. ఆ బాధ్యతలు హెచ్ఎండీఏకు అప్పగించాలని అంతా ఓకే చేశారు. దీంతో తొర్రూరు, బహదూర్ పల్లిలో ఓపెన్ ప్లాట్లు, హైదరాబాద్ బడ్లగూడ, ఖమ్మంలో రెడీ టూ ఆక్యుపై గా ఉన్న ప్లాట్లను అమ్మే బాధ్యతను హెచ్ఎండీఏ మీదేసుకుంది. ఆన్ లైన్ వేలం వేసే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎంఎస్‌టిసి ఆధ్వర్యంలో వేలం వేస్తోంది.

రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని తొర్రూర్‌లో 117 ఎకరాల్లో వెయ్యి ప్లాట్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసింది. తొలివిడతగా 30 ఎకరాల్లో 223 ప్లాట్లు అమ్మకానికి పెట్టింది. అదిపెద్ద వెంచర్ లో సబ్ స్టేషన్, సీవరేజ్ ప్లాంట్, 40,60 ఫీట్ రోడ్లు, పార్కులతో ప్రైవేటు సంస్థలకు దీటుగా వెంచర్ ను డెవలప్ చేసింది. ఈ–వేలంలో పాల్గొనే వారు ఎంఎస్‌టిసి వైబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని ప్లాట్ కి లక్ష చొప్పున డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఒకవేళ వేలంలో ప్లాట్ దక్కకపోతే వెంటనే మనీ రిఫండ్ చేస్తారు. తొర్రూర్ లో చదరపు గజం 20 వేల రూపాయలుగా ప్రారంభ ధరను ఫిక్స్ చేశారు. ఇక దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లిలో 30 ఎకరాల్లో 101 ప్లాట్లను అభివృద్ధి చేయగా దీనికి ఒకవైపు మల్లారెడ్డి యూనివర్సిటీ, మరోవైపు ఫారెస్ట్, ఇంకోవైపు విల్లాలతో పర్యావరణహితమైన ప్లాట్లు తయారుచేసింది. ఇక్కడ ప్రారంభ ధరను చదరపు గజం 25 వేల రూపాయలుగా నిర్ణయించారు. నాగోల్ బండ్లగూడ వద్ద 26 ఎకరాల విస్తీర్ణంలో 33 టవర్స్ తో మొత్తం 2,700 ఫ్లాట్లను రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ నిర్మించి.. వాటిలో కేవలం 500 ఫ్లాట్లు విక్రయించారు. మిగిలిన వాటిని హెచ్ఎండీఏ వేలం పాటతో అమ్మబోతుంది. ఖమ్మం మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ స్వగృహాలోని 8 టవర్స్ లోని ఫ్లాట్లను ఈ నెల 14 నుంచి హెచ్ఎండీఏ ఈ ఆక్షన్ తో అమ్ముతుంది. హెచ్ఎండీఏ చేపడుతున్న భూముల అమ్మకాలతో రిజిస్ట్రేషన్ల పేరిట ప్రభుత్వానికి 7.5 శాతం సొమ్ము సమకూరుతుంది. వ్యవసాయేతర భుముల సేకరణ ల్యాండ్ పూలింగ్ కావడంతో ఇక్కడ వ్యాపారం కాదని.. అభివృద్ధి చేసి రైతులకు, ప్రభుత్వానికి హెచ్ఎండీఏ సంస్థ లబ్దిచేకూరుస్తోందని అధికారులు చెబుతున్నారు.



## ‘మై హోమ్ సయూక్’ ను లాంచ్ చేసిన అల్లు అర్జున్

హైదరాబాద్‌లో పేరుగాంచిన రియల్ ఎస్టేట్ సంస్థ మై హోమ్ గ్రూప్ మరో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌ను లాంచ్ చేసింది. ‘మై హోమ్ సయూక్’ పేరుతో దీన్ని ప్రారంభించింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రారంభించారు. గోపనపల్లి–తెల్లాపూర్ రోడ్‌లో,ఐటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, హైటెక్ సిటీలకు అత్యంత సమీపంలో మై హోమ్ సయూక్ ప్రాజెక్ట్. 12 టవర్లతో, 3780 ఫ్లాట్స్‌గా నిర్మించనున్నారు.మై హోమ్ సయూక్‌లో 6 టవర్ల కోసం బుకింగ్స్‌ను కూడా ప్రారంభించారు. భారీ ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌లో భాగం మై హోమ్ సయూక్, మైహోమ్ గ్రూప్ ప్రతిమ గ్రూప్‌ల ఉమ్మడి వెంచర్. హైదరాబాద్ సమీపంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన విల్లా ప్రాజెక్ట్– ప్రిస్టిన్ ఎస్టేట్స్‌ను ప్రతిమ గ్రూప్ అభివృద్ధి చేసింది.మై హోమ్ గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ రామేశ్వర్ రావు మాట్లాడుతూ, ‘సౌకర్యవంతమైన జీవనం, అంతే సౌకర్యవంతంగా ఉండే ప్రాంతాలలో, కమ్యూనిటీలకు అతి చేరువగా ఉండేలా హౌసింగ్ ప్రాజెక్ట్‌లను మూడు దశాబ్దాలకు పైగా అభివృద్ధి చేస్తూ అగ్రగామిగా మై హోమ్ వెలుగొందుతోందని, దానికి కొనసాగింపే మై హోమ్ సయూక్” అని అన్నారు.

ప్రాజెక్ట్‌లో ప్రధాన ఆకర్షణలుగా ఎన్నో కనిపిస్తాయి. 7.5 ఎకరాలలో సెంట్రల్ ల్యాండ్‌స్కేప్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నుంచి 5 నిమిషాల ప్రయాణం, ప్రతి టవర్‌కూ డబుల్ హైట్ ఎంట్రెన్స్ లాబీ, ఒక లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో క్లబ్ హౌస్, రాబోతున్న ఇంటర్నేషనల్ స్కూల్, సయూక్ కు పక్కనే 2 రూఫ్‌టాప్ టెన్నిస్ కోర్టులు, ఏసీ స్విమ్మింగ్ పూల్ వంటివి ఇందులో ఉన్నాయి.


SAMOOHA
PROJECTS PVT LTD
SAMOOHA GOLDEN GATE
PHARMA CITY, HYDERABAD
HYDBAD
PHARMA CITY
Our Projects
SAMOOHA
GREEN PHARMA ONE
SAMOOHA
PHARMA VALLEY
SAMOOHA
GOLDEN GATE
SAMOOHA
PHARMA VILLAGE
SAMOOHA
VAARI SONTHILLU
SAMOOHA
PHARMA AVENUE
CONTACT
7780698936 / 9652659730
www.samoohaprojects.com

RNI APTEL/ 2010 / 34498

PREMIUM VILLA PLOTS

Projects By

# KAKSHAYANI
INFRA AND DEVELOPERS PVT. LTD.

DTCP LAYOUT

TLP. No. 29/2019/DTCPO/YDRB

100 Acres DTCP Mega Housing Project

# Bhuvaneswar Heights

## Phase - 1,2,3,4&5

**@ Chinna Kandukur, Yadadri Bhongiri Dist.**

*a 100 Acers DTCP Mega Housing Project with Attractive and Comforts*
*The Special Attractions of the Venture is that : In 1 Acer Land we will be constructed a commercial huge Hotel with all Amenities*





LIVE WITH NATURE FARMING IS THE FUTURE

*Beautiful Investments for Peaceful Life.....*

Warm Welcome to

URBAN FARMING COMMUNITY

# Surabhi gardens-1&2

## Farms & Resorts @ Kolanupaka












**Corporate Office :** # 3-6-317, 3rd Floor, SBH Colony, Above Telangana Grameena Bank, Near L.B. Nagar Metro Station, L.B. Nagar, Hyderabad.

*Call : +91 98666 67353*